The Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper
for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

తూప్రుబజారు, హైదరాబాదు (దక్కన్.)

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

సం॥చందారూ ౬-౦-౦
అర్థ ,, ,, ౩-౦-౦
విడి ప్రతిక ౦-౧-౦

GOLKONDA PATRIKA

HYDERABAD, (Dn.) THURSDAY 28.3-1935

103597

ప్రాతపత్రికకు
వెల ప్రత్యేకము

సంపుటము ౯ } శా.శ.౧౮౫౬ శ్రీభావనామసం॥ ఫాల్గుణ బ॥ ౯ గురువారము ౨౩-౬-౪౪ ఫ. { సంచిక ౭౫

విష్ణుదాసు లక్ష్మీకాంతరాయ విరచిత పద్యములు

అతనుగూర్చి

మ. అమరుల్ దైత్యులుగూడి తొల్లియధికా
యాసంబుచే మంధరా
గముగవ్వంబొనరించి ద్రచ్చునెడ దు
గ్ధక్షీరధిన్ గాలకూ
టముజన్మించిన యత్నమున్ విడిచె క
ష్టంబంచ సుకొప్వాలై
యమృతంబందుదయించు నంతవరకా
హా! నీబలంబెట్టిదో?

మ. జయచంద్రక్షితి పాలుభావమున నై
ష్యమ్యంబుగల్పించి కాం
డియు ధైర్యంబుజనింపఁ జేసిరణవా
టిన్ సాహబొద్దీను కా
వయు ఢిల్లీ నగరాధినాథుజొహానా
షంకీయుజంపించి నీ
వయరో హైందవరాజ్యదీపికను నా
హా! యార్పి తేనిర్దయా.

లక్ష్మినిగూర్చి

మ. కరిపై నెక్కిరొకందు సేవకులును
చ్ఛత్రచ్ఛత్రముల్ వట్టి, చా
మరముల్ వీవ, సువర్ణభూషణముల
మైఁదాల్చి శ్రీదేవి;
ఇకమ్మను, వేరొక్కడు గోచిపెట్టుకొనితు
న్నానాంగుఁడై తిర్గ నే,
నిటు ... భవదుదంచ
... కాలోకముల్

మ. వలలాహారులు, మద్యపానవిరతుల్
వారాంగనాదాసులున్
ములువల్ దుష్కులసంభవుల్ గఠిన
చిత్తుల్ వంచకాగ్రేసరుల్
కవితానర్హమతుల్ నిరక్షరులు లో
కంబందునన్ నీకటా
తుల సద్గుణమాత్రశోభితరు దం
చద్వృత్తులై వంద్యులై.

బకసంబోధిమ

మ. సకలోర్వీ జనపాలిమెచ్చుగతి మి
త్రశ్రీకరనీరమ్ములన్
బ్రకటంబయ్యెడు కైవడిన్ దలఁపఁగా
భావింపగానేర్తువో?
న్యకులశ్రేష్ఠమవో? మరాళమునకున్
సామ్యంబు నేనంచునో
బకమా! నీమదినింత మిక్కుటపుగ
ర్వంబేల చాలింపుమా.

పుత్రనీతి

(భవానీసింగ్ వాహుక్)

గీ. అన్నతోపాటు లక్ష్మణుం డడవికేగి
కష్టములకోర్చి సేవించి కాంచెముక్తి
నీవు నీయన్నపై పట్టి నెనరుజూపి
తత్ఫలానందమునుగాంచి తనరుపుత్ర.

గీ: అన్న పాదుకలనుదెచ్చి యనుదినంబు
భక్తితోడుతఁబూజించె భరతుఁడొలమి
నీవు నీయన్న పాదుకల్ నియతిగాను
బూజగావించి నన్ముక్తిఁ బొందుపుత్ర.

గీ. గ్రుడ్డియన్నను గద్దెపై గూరుచుండ
బెట్టి సేవించె పాండుభూ విభుఁడు ప్రేమ
నగ్రజునినీవు నిట్టులే యగ్రపీఠ
మిచ్చి సేవింపుసత్కీర్తి వచ్చుపుత్ర.

గీ. కవలు భీమ పార్థులునన్న గారియాజ్ఞ
నండి పేర్గాంచిరి భరత ఖండమందె
నీవును భరతఖండమం దేజనించి
పేరుముంచక మెలగు మాతీరు పుత్ర.

రాధాస్వామీ

(గార్లపాటి రాఘవరెడ్డిగారు)

క. శ్రీఁదతల జగదంత
ర్యామీ! సుజనానుగామి! రాధాస్వామీ!
నామొఱవినవా' యిాకో॰ల
గాములకేకవైన వ్యవధి కలదా లేదా?

చ. అమల, సునాదిమధ్యలయ
మచ్యుత, మప్రతిమాన, మప్రమే
య, మతిప్రాపీక, మవ్యయ, మ
నంత, మఖండము, నాగమాంతవే
ద్యము, ననవద్యమైయులరు
దా క తేజము నందు ముగ్ధతో
యములటు లీనతన్ గను ను
పాయముఖాకు నను గ్రహింపవే!

చ. నిలువదు తావకీనమగు
నిర్మలినాకృతి నామనంబు ని
శ్చలగతి, నైహికక్షణిక
సౌఖ్యములన్ భ్రమియించుచుండు ని
చ్చలు, బరమార్థసాధకము
సత్సహవాసము నిచ్చగింపద
గ్గలికఁ బరార్థవంచకుల
కల్లలకుబ్బు, నెటుల్ తరింతునో.

తే.గీ. ముక్తికాంత గృహద్వారమును దెఱవఁగ
దెరుపు దోపక గురువర! తెలివిఁదొఱఁగి
యకట! సంసృతి మృగతృష్ణ నస్మదీయ
చిత్తమృగము భ్రమించుచుఁ జిక్కుచుండె.

తే.గీ. ఎట్టి యైహికతుచ్ఛ భోగేచ్ఛ మునుఁగు
చున్న నీకళియుగమి నాయుల్లమెవుడు
దివ్యదర్శకయంత్రమై దశనిలిపిన
సత్తరాళిముఖమ్మైన యొప్పుమాకు.

పమిడిప్రత్తి గ్రామపరిశ్రమలు

ఉపయోగ మార్గములు

వి. వెంకయ్యగారు బెజవాడనుండి యీ క్రిందివిధముగ వ్రాయుచున్నారు:—

అఖిలభారత గ్రామపరిశ్రమ సంఘము యొక్క బెంగాలుశాఖవారు ప్రత్తిచెట్లను పైరు చేయువిషయమునకు గడంగినందున చాల శ్రేష్ఠమైన కార్యమునకు పూనినట్లగుచున్నది. ప్రసిద్ధప్రఖ్యాతిబడసిన ఢక్కామల్లులను తయారుచేయుటకు ఉపయోగింపబడుచుండిన అందమైనట్టియు, నిడుపుగలిగినట్టియు ప్రత్తిని ఉత్పత్తిచేయు మొలకలగింజలను సేకరించి పరిశోధనలనుచేయుటకు వంగరాష్ట్ర శాఖవారు ప్రయత్నించుచున్నారు.

దక్షిణఇండియాలో, ఆంధ్రజిల్లాలయందు వృక్షములందు పండుప్రత్తిని అభివృద్ధిపరచుటకు ఎక్కువ సదుపాయములుగలవు. కృష్ణా గుంటూరు, గోదావరి జిల్లాలలో ఇండ్ల వెనుక భాగములలో మూడురకముల ప్రత్తివృక్షములుగలవు. ఒకసారినాటబడిన చెట్టు ఏబది సంవత్సరముల కాలము జీవించియుండును. మొదటిరకపు ప్రత్తి చెట్టు దృఢమైనట్టియు కురుచైనట్టియు ప్రత్తినిగలిగి యుండును. ఈప్రత్తిచెట్టుగింజలు మూత్రకాయములవలెనుండును. రెండవరకము పమిడిప్రత్తి అని పిలువబడుచున్నది. ఈప్రత్తిచెట్టుయొక్క పువ్వు ఎంతో తెల్లనైయుండును. దీనియందలిప్రత్తి కురుచయై గింజలకు గట్టిగాఅంటుకొనియుండును. మూడవరకపు ప్రత్తిచెట్టు పొదవలె విస్తరించియుండును, నల్లనివిత్తులను గలిగియుండును. ప్రత్తిగింజలకు అంటుకొనకయుండుటచే యిదిచాల బాగుగనుండును. ఈచెట్టులోనిపువ్వులు పసుపువన్నె గలిగియుండును. కొందరు దీనినికూడ పమిడిప్రత్తి యనిచెప్పుచుందురు. పమిడిప్రత్తియనగా ఎఱ్ఱపువ్వులను సన్నని చిన్నఆకులను గలిగిన ప్రత్తియేయని భావించవలసియుండును.

పైనతెలుపబడిన మూడురకముల ప్రత్తిచెట్లలో పసుపుపచ్చని పూలుగల కడపటిరకపు పొదవలెనుండుచెట్టు యిరువదిసంవత్సరములకన్నను ఎక్కువకాలము జీవించునని గమనింపబడియున్నది. క్రమముగ ప్రత్తిని సేకరించుచుండిన ఎడల ప్రత్తి పొదవలెనుండుచెట్టుయును రెండువీసెలకన్న అధికముగుప్రత్తిని యొసగుచుండును. ఈలాటిచెట్లు ఆరుయుండినయెడల నలుగురు సభ్యులుగలకుటుంబమునకు కావలసినంత ప్రత్తినిచ్చును. నాజూకుకొరకై అధికవ్యయముచేసి పువ్వములులేనట్టియు వాసనరహితములైనట్టియు, క్రోటను ఒకవిధమయిన మొక్కలు అను చిన్నచెట్లను పెంచుటకు బదులుగా ప్రతియింటివారును నాలుగుప్రత్తిచెట్లనైనను నాటుటకుశ్రద్ధబూనవలెను. గుంటూరు, రాజమండ్రి బెజవాడలలో నుండు గ్రామపరిశ్రమల సంఘములు వారికిదగ్గరనుండు గ్రామాదులందు అధమపక్షము ఒక ఎకరపునేలనైనను బాడుగకుతీసుకొని ఇండియా ప్రాంతములలో దొరకు ప్రత్తిచెట్ల రకములన్నిటిని కూడ అందుపైరుచేసిన చాల బాగుగానుండును. ఇక్కార్యమునకు మిగుల అనుభవమును కలిగిన కర్తను నియోగించవలసియుండును. అనేకప్రదేశములందు ఇండ్లపెరళ్లలో పమిడిప్రత్తిచెట్లనుండి మొట్టమొదటిసారిగింజలను రాబట్టదగును. ఈయుద్యమమునకగు ఖర్చులు చాలకొంచెమైయుండును.

నిడుపుగను దివ్యముగను నుండుప్రత్తిని ఉత్పత్తిచేయగలిగినపుడే చాలశ్రేష్ఠమగుగుడ్డను నేయుటకు వీలుండును.

ప్రత్తివృక్షములలో కొన్ని శ్రేష్ఠమైనవిగల నిడుపుగనుండుప్రత్తిని ఉత్పత్తిచేయుటలో అవి వానికొక్కనవి నేను తెలిసినచెట్లలో తెల్లనిప్రత్తి నిడుపుగలిగియుండును.

ప్రత్తివృక్షములను పెంచుటకు సామాన్యముగా మూడాటంకములను తెలుపుచుందురు.

అవృక్షములు కీటకములచే నశించుటకు వీలుగలిగియుండును.

కట్టకడపట అవిచాల క్షీణదశకువచ్చును.

చాల సంవత్సరములు ఒకే ప్రదేశమున నిలుకడగనుండుటచేత ఆచెట్లుభూసారమును నాశనము చేయును.

పైవిమర్శలకు యీ క్రింది ప్రత్యుత్తరములుగ నుండగలవు.

వేదకాలమునుండి పైరు చేయబడుచున్న నాటుప్రత్తిచెట్లు శ్రేష్ఠమైన ప్రత్తినే యిచ్చుచున్నవి. ద్విజులు వారియజ్ఞోపవీతములకు యీ పమిడిప్రత్తినే వాడుచున్నారు. ఈ స్వదేశపుచెట్లన్నియు కీటకబాధలనుండి తప్పింపబడి పైరు చేయబడుచున్న ప్రత్తిమొలకలే యీచీడపురుగు పాలబడుచున్నవి. ఇంకొకవిషయము. మామిడి చెట్లకు కూడ అప్పుడప్పుడు యీ పురుగులబాధ కలుగుచుండుట అందరికిని తెలిసినవిషయమే. అందువల్ల మామిడితోపులను యికమీద వృద్ధిపరచరాదా? ఈచీడకు నివారణోపాయములను సాధించవలయునేగాని చేతులను ముడుచుకొని కూర్చుండదగునా? అది పరిహాసాస్పదముగ నుండును.

ప్రత్తిచెట్టు క్షీణించునను విషయమునుగూర్చి తెలుపబడినది. కాని ప్రత్తిచెట్ల క్షీణత పొలములలో పైరుచేయు ప్రత్తిమొలకలంత శీఘ్రక్షీణత గలిగియుండలేదు. అని తెలిసికొనదగును.

భూసారము నశించుననువాదమునకు ప్రతివాదము లేకపోలేదు. ఇంటిలోని పెంటనంతయు నూడ్చి చెట్టుయొక్క మూలమువద్ద వేయుచు నీరు పోయుచుండినయెడల భూసారము ఎల్లప్పుడును బాగుగనే యుండును.

ప్రతిపెరడులోను అయిదు లేక ఆరుచెట్లు మాత్రము ఉండుటచేత చీడను తొలగించుటకు యింటివారు చాల శ్రమపడవలసి యుండరు.

ఈవిధముగ ప్రతికుటుంబముగూడ తమకు కావలసిన వస్త్రములకు తగినంత ముడిప్రత్తిని ఉత్పత్తిచేసికొనగలుగును. కావున పూర్వమొకప్పుడు స్త్రీయొక్క వ్రేలిఉంగరము గుండ చాల గజములపొడవుగల వస్త్రము ఒకేసారి లాగుటకు వీలుగనుండిన "మల్లు"ను తయారుచేయుటకు ప్రత్తిని యిచ్చుచుండిన వృక్షమునువెదకి కనుగొనుటకై కాలము ఆసన్నమైనది.

[హిందూ పత్రికనుండి [illegible]]

మనుష్యుని మలమువల్ల దేశాదాయము

గాంధిమహాత్ముని లేఖ

"గ్రామములలో పారిశుధ్యము నభివృద్ధి నొందించుట కిప్పుడా ప్రయత్నములు జరుగుచున్నవి. గ్రామములును పట్టణములను అపరిశుద్ధములుగా నుండుటకు అస్పృశ్యతయే ముఖ్యకారణము. ఒకడు వదలినమలము అతడు తాకిన వాడు మైలపడునను నభిప్రాయము ప్రజలకందరికినికలదు గాన ప్రజలు తమమలమును తీయుటకు ప్రత్యేకముగా తమలోకొందరిని నియమించిరి. ఇట్టికృత్యమును సేవ చేయుచున్నవారిని సవర్ణులు సంఘమునుండి బహిష్కరించి అనేకవిధములగు కష్టములకు పాలుచేయుచున్నారు. కుష్ఠరోగులను చూచినట్లువారిని నికృష్టముగా చూచుచున్నారు.

ఇదిచాల అన్యాయము. మనమలమును మనమే తీసివేయవలెనుగాని అపనికి మరియొకరిని నియమింపకూడదు. అపుడుమనము పరిశుభ్రతను బాగుగా తెలుసుకొనగలుగుదుము. ఇపుడు తరచుగా కలుగుచున్న వ్యాధులు అపుడుపూర్తిగా తొలగిపోవును. మనుష్యులమలము చాలయమూల్యమైనది. దానినిపుడు మనము వ్యర్థపరుచుచున్నాము. మలమునుసరిగా నుపయోగించినచో ఒకనిమలమువలన ఒకసాలుకు రెండురూపాయల వంతున ఆదాయమువచ్చును. "అనిజ. టి. పౌలదుగారువ్రాసెను. ఢిల్లీలో ౩౮౩౦౦౦ మంది ప్రజలలో మలములలోనుండి కలుగు నైట్రిజనుతో ౧౦వేల ఎకరములకు తక్కువకాకుండను ౯౫౦౦౦ ఎకరములకు మించకుండను. భూమికిమంచి సారమును కలిగింపవచ్చును" అని ప్రొఫెసరు బ్రూట్లి వ్రాసెను. మనము మనపాకీవారిని సరిగాచూడకపోవుటవలన, అతి ప్రాచీన కాలమునుండియు మిక్కిలి విఖ్యాతమగు ఢిల్లీ నగరమందుకూడ కొన్నితావులు మిక్కిలి అసహ్యకరముగా నున్నవి. ఇదిమిక్కిలి అవమానకరము. మనమందరమును పాకీపనిని చేయునెడల యిందు విషమగుచున్న మలము పంటలకు అమూల్యాహారమగును. మనదేశమున జనసంఖ్య కనీసము ౩౦ కోట్లున్నది. ఈ మలమువలన సాలుకు ౬౦ కోట్ల రూపాయలు దేశమునకాదాయము రాగలదు.

దీనియందు నమ్మకముగలవారు ముందంజవేసినచో క్రమముగా అందరునుగూడ నటులనే చేసెదరు. పశువులపేడ ఎంత విలువవైనదో మనుష్యులమలముకూడ నంతే విలువవైనదే యనుటకెట్టి సంశయమును లేదుగాన దేశమున విద్యాధికులందరును దురభిమానమును వదలి స్వయముగా తమ మలమును శుభ్రపరచుచు యితరులకు మార్గదర్శులు కావలెను" అని మహాత్ముడు మార్చి ౧౫ వ తేది వెలువడిన హరిజన పత్రికలో వ్రాసెను.

జాబులు

శ్రాద్ధములు

మ. రా. శ్రీ. కె. నారాయణరెడ్డిగారికి.

మహాశయా! శ్రాద్ధవిషయమును గురించి గతవారం సంచిక గురువారము నాటి గోలకొండపత్రికలో తా ము ప్రకటించిన సంశయములను చూచితిని. వాటిక్రింది సమాధానము లొసగబడుచున్నవి, గ్రహించగలరు.

"కృతఘ్నుని, అకృతాభ్యాగమ విషయమై తాము కర్మఫలమునకు సమానమని వ్రాసినారు, అది సమంజసము కానేరదని నాయభిప్రాయము." అని వ్రాసియుంటిరి. మీరిట్లు వ్రాయుటకు కారణము నేనచట వ్రాయబడిన వ్యాసమును బాగుగ పరిశీలించకపోవుటయని యూహించు చున్నాడను.

"కర్మ అగోచరము. ధనము కనిపించేడిది" అని వ్రాసి కర్మధనములకు దృష్టాంతము పనికిరాదని యభిప్రాయపడియుంటిరి. దీనివల్ల తేలినదేమనగా! రూపము గలవానికిని, లేనివానికిని దృష్టాంతమివ్వరాదనిగదా? కీర్తి అనునది అగోచరముగనుండి, ఇస్పిలగోచరించును, ఇట్టి కీర్తికి కాళిదాసాది మహాకవులు దృష్టాంతము ప్రయోగించియున్నారు. ఆకాశము రూపములేనిది. నదులు రూపముకలది. ఇట్టికవి స్త్రీయొక్క నడుమును ఆకాశముతోను పోల్చుచుందురు. ఇట్టి కర్మధనములకు దృష్టాంతమిచ్చుటవల్ల దోషము కల్గనేరదు.

చచ్చినవారికొరకు కర్మఫలమున్నను పోవునా? అని లిఖించితిరి దీనివల్ల ఊహింపదగినదేమనగా, కర్మ యగోచరమైనను దృష్టాదృష్ట స్వరూపములలో ఏదోయొకటి కలిగినదని మీరు గ్రహించియుండరనుకొనెదను. ఏలయన, రూపములేనిదైనను కర్మలు చావవు. వాని సామర్థ్యమెందు నేరదు, ఇతరస్థూలసూక్ష్మములవలె పంచభూతస్థూలముగంటె సూక్ష్మమయిన సూక్ష్మమునుండి స్థూలమునకు శక్తిమంతులు చేయుచునేయుందురు. అట్టి కర్మవిశేషములను రూపహీనములను చెప్పుటకు గ్రహింపవలయును.

అందుచేత చేయబడిన కర్మవిశేషమే కరూపమవుటకు అనుసు, "ఆత్మాపుత్రనామాసి" అను ప్రమాణానుసరణి పుత్రునియందు తండ్రి సన్నిహిత సంబంధముండుటంబట్టి యు, సమాసము తండ్రినుద్దేశించి చేసినకర్మలు తండ్రికి యుక్తము. కాన కృతఘ్నుని అకృతాభ్యాగమదోషము లేర్పడనేరవు. పుత్రులేగాని, వారసులేగాని మృతుని వాత్సల్యము వలన కర్మలు చేయుదురని లోకప్రసిద్ధము.

భావ, కార్తిక మాసములగు గోలకొండపత్రిక నాలుగవపుటలో మీరువ్రాసిన యుక్తిసంగతి తెలియజేసితిని. నేను దానిపైకాకిని ప్రకటించిన వ్యాసమును యింతకుపూర్వమే చూచియుంటిని. దానిలో కొంత నిట్లు వ్రాయబడియున్నది. నిత్యకర్మానుష్ఠానము చేసి కొన్ని పిండములను పితృదేవతలకు పెట్టెను. ఇట్లుచేసిన తర్వాత అతనికి ఐశ్వర్యము కలిగి సకలసౌభాగ్యములు యుక్తమయ్యెను." అని వ్రాయబడియున్నది. సర్వసాధారణముగా యేదోనాక ప్రయత్నము చేసిననేగాని ఐశ్వర్యము కలుగుటకు అవకాశములేదను సంగతి తెలిసినవిషయమే. పైవాక్యము వలన అర్థమగుచున్నది. ఆర్యసమాజీయులు పురాణములయొక్క యథార్థమును కప్పిపెట్టుచున్నారు. ఇదిగాక శాస్త్రి రామశాస్త్రిగారిచే రచించబడిన పురాణవర్ణనమను గ్రంథము గతవత్సరము సంవత్సరమునకుపూర్వము ప్రకటింపబడినది. ఆర్యసమాజమువారు తెలంగాణమున సనాతనధర్మసభ వారికి పంచిపెట్టియుండిరి. వారికి జవాబుగా మాధవాచార్యశాస్త్రిగారు ప్రతిపక్షమున రచించిన చిన్నపుస్తకము నచ్చు చేసి పంచిపెట్టియుండిరి. వాటినిమీరు చూచినయెడల ఆర్యసమాజమువారి ప్రమాణములయొక్క యథార్థములను యెట్లు కప్పిపెట్టునదో విశదమగుగలదు.

తాము వేదమందు దీనివిధానమున్నదని తెలిపినచో దీనికార్యక్రమము యెప్పటినుంచి ప్రారంభమైనది తెలియ చేయగలరు అనికూడ వ్రాసితిరి. వేదము యెప్పటినుండియున్నదో అప్పటినుండియే దీనికార్యక్రమమేర్పడినది. గతవారపు సంచికయందు గురువారమునాటి గోలకొండపత్రికలో వేదమంత్రములనుకూడ నుదహరించియున్నాము. గమనించగలరు. దేవలస్మృతియందు వ్రాయబడినరీతి యే సమయమందు జన్మించినవారికిగూడ శ్రాద్ధఫలము ప్రాప్తించునని కచ్చితముగ వివరించియుంటిమి గాన సంశయము కలుగ నేరదు.

"ఇక పక్షపాతవిషయమై సత్యార్థప్రకాశమే చెప్పుచున్నది" అని హృదయపూర్వకముగ లిఖించితిరి.

ప్రపంచములో సత్యప్రపంచము లేదనుకలదో వారందరును సత్యమును వెల్లడించలేరను నుద్దేశ్యములతోనే ప్రచారములను చేయుచు గ్రంథములనుగూడ వ్రాయుదురు. ఆ తెగకూడ కొన్నికొన్ని స్థలములందు పాండిత్యము కలుగుచున్నను. ఆరీతి సత్యార్థప్రకాశము నందుగూడ పాండిత్యములకేమి లోటుగలదు. ప్రస్తుతము సత్యార్థప్రకాశమునుండి కొన్ని వివరించుచున్నాడను.

అది పక్షపాతములతో వ్రాయబడినదో, పరాభవముతో లేక యథార్థములతో యుక్తిప్రమాణములచే నిరూపించగలరు.

"సత్యార్థప్రకాశ, సముల్లాస ప్రకారముగ (౧౯) "ముక్తి" అనగా సమస్తదుఃఖములనుండి విడిపడుట, సర్వవ్యాపియగు పరమేశ్వరుని సృష్టియందు స్వేచ్ఛగా సంచరించుట యను. నిర్ణీతకాలమువరకు ముక్తియొక్క ఆనందమును అనుభవించి తిరిగి సంసారమునకు వచ్చుట" అని వ్రాయబడియున్నది.

ప్రపంచమున యెంతమంది మతప్రవర్తకులుగలరో వారందరును ముక్తపురుషునకు పునర్జన్మకలదని వేదాది సత్యశాస్త్రములవల్ల నిరూపణచేయుచుండ ఆర్యసమాజీయులు ముక్తపురుషునకు పునర్జన్మ కలదని వ్రాయుట పక్షపాతము కాదా?

"ముక్తపురుషుడీశ్వరసృష్టియందు సంచరించు"నని వ్రాసిరి. అసృష్టియెట్టిదో తెలియజేయగలరు.

సత్యార్థప్రకాశ యేకాదశ సముల్లాసము ౧౯౫ పుట చేతినందియున్నది.

"విశిష్టాద్వైతులు నారాయణీయులతో కూడియున్న (చిదచిద్విశిష్టుడను) యీశ్వరుడొక్కడని మాత్రమెంచుకొనుట యను అద్వైతమని చెప్పుటయును, పొట్ట కాళ్ళర్థము", అని వ్రాయబడియున్నది.

ఆర్యసమాజీయులుగూడ జీవేశ్వరప్రకృతులను అనాదిసిద్ధములు ఒప్పుకొనుచుండగా: వీరు అంతయును నిండియుండు సర్వేశ్వరునికన్న జీవప్రకృతులు పృథక్సిద్ధములని యెట్లు గ్రహించగలిగిరో తెలియజేయగలరు.

"తమవ్యాసమునకుత్తరము ఆర్యసమాజము వారిచే తెలియవలెనని గోలకొండపత్రికాముఖమున వెల్లడిచేయగలరు" అని వ్రాసియుంటిరి. ఇంతవరకు దానికై ప్రతీక్షించి ప్రతీక్షించి మీకొరకు ఈ సమాధానమొసంగితిని.

ఇట్లు,
వైద్యభాస్కర ఓ. వి. వరదాచార్యులు.

ఉపకారవేతనములు

మ. ఘ. వ. ప్రభువుగారు ఒకధర్మానాచే అనుమోదర హైమాత్ సాహెబ్ గారికి ముప్పదిరూప్యములకేలాది ఆజన్మాంతము వేతనము నొసగుటకు మంజూరి యిచ్చిరి.

మహారాజా సర్ కృష్ణప్రసాద్ బహదూర్ గారు ఇస్మానియా ఆసుపత్రిలోని ఫ్యాక్టరీ మహాసిబ్ సకలసదరు పట హుస్సేనుల్లీ సాబ్ వీరి ప్రభుత్వము పనిజేయు ఆజన్మాంతము ముప్పది రూపాయలు యిప్పించిరి.

ఫ్రెంచిగారికి అంత్యసత్కారములు

నగరరక్షకశాఖవారు కర్నల్ సర్ రిచర్డు షెన్విక్ ఫ్రెంచ్ గారికి కడపటిసత్కారార్థమై ఏప్రిల్ ౧౯౩౬ తారీఖు ఆదయము రాగండలకు పెట్లాబుర్జుగ్రౌండులో జనరల్ పరేడు గావింతురని తెలియుచున్నది.

నిజామురాష్ట్రపు మా ముదుగుం పరిస్థితులు

ఆర్థిక పరిస్థితులలో దినదినము దుఃఖపరుపు ఇప్పటి ఈపరిపాకమొనరించి మాజాతిదగండ్లు. తెలియుని మామనుటేను. తోటివారితో సమానముగా జీవించువారలేనందున ఆదివాసులపడినవారందరును పనులకన్నను పస్తులున్నను హీనముగా పనులుచేయుచుకొనుచు అంటనటిగిన ప్రతిఫలమయినన్వక ఎండలో యెండి వానలో తడిసి చలిలో వణకుచు యితరుల మేడలలోనే సుఖము గడపుచున్నారు. ఇంత యోచనకు దయారాదంనుచ మాజాతిసంఘప్రసారములను మాకు మన్నారు. కార్మికసంఘము లేర్పాటుచేయుచున్నారు పెట్టుబడి పెట్టువర్తకులు మాయందు అనుగ్రహముంచిన మాజాతి బాగుపడును. కష్టము చేసెడివారము మేము. మాచేయునెప్పుడు పొట్టబోసుకొనువారు ఇతరులు.

విద్యావిషయమున విచారించగా మాజాతియెంత హీనముగానున్నదో తలపోసినకొలది ఆదరింపబడుచున్నది. అసలేమాకు అక్షరములను నేర్పుటకే అదృష్టములేదాయెను. అదృష్టము ఫలించినను మాతల్లులు అక్షరములేనివిద్య నేర్పినవారే. విద్యయే మాకు చాలునంటె, ఇప్పుడే "మా భాష" కావలెనని వచ్చెను. పైమరేవిద్య పనికిరాదని "యింగ్లీషు" అను దినబతినచ్చెను. అదికూడ నేర్చి "మాభాష" అనుకొనియున్న మా భాషలో బోధించరాదు. ఇప్పుడింగ్లీషులో విద్యనేర్పుకొనుచున్నాము. మాతృభాషలో నేర్వగూడదని యుండెను. తెలుగుభాషలో బోధించిన మనస్సునకు హత్తుకొనునని పరభాషలో నేర్చుకొనుటెట్లు? "చదువు చెప్పువారు తెలియదు" అను సామెతకు తగును. నేను ప్రచారము చేసినంతవరకు మా విద్యవిషయమున ఎవరును శ్రద్ధగొనడములేదు. సంఘముయొక్క స్థాపనకు మాజాతివిద్యగరప ప్రయత్నించినవారెవరును లేరు. మేము హాస్యాస్పదులము. మీరందరు శ్రద్ధగొనుచున్నారు. మతములో బిసివిద్య నేర్చుకొనువారలు అంతరంగమే కలిగియుందురు. గాని పుస్తకములు శ్రద్ధగొనుటలేదు. ఒకనాటి రహాబరు పత్రికయందు నగరములో వున్న బడులు పాఠశాలలు నడుపుచున్నారు. వీరెంతగనుమిత్యము చేయుచున్నవిషయము ఆలోచించదగినది. అవిషయమున గ్రహించి ప్రభుత్వము పాఠశాలలు స్థాపించిన, మనరాష్ట్రములోని నిమ్నజాతుల మనవారికి చాలా మేలుచేసినవారగుదురు. దీనిని రహబరుపత్రికయందు విశదపరచెదరు. ఇక మతవిషయము విచారించెదను.

కులకట్టుబాట్లు యెంతవరకును ప్రాబల్యమునొంది యుండియున్నవి. హిందూమతమును మాజాతులు ఆర్యులు పల్లెలలోను పట్నములలోను దృష్టాంతరముగా బలవంతముగా నడచినవారిని పంచములని మూలంతత్వము తెలిసి తీర్మానములుగానివి మానుకొని అందరిని సంతసించి వింధ్యాచలములు చెప్పితిరి.

సంఘమునకు పనిచేసిన ప్రముఖులు జాతీయమునకై పాటుపడిన సంస్కర్తలను శాస్త్రీయముగా సంఘాభివృద్ధికి సమానమగు బహిష్కృతులను నేనెట్లు పరిశీలించెదను. సర్వజనులకు బ్రాహ్మణులకు పనిచేయదగినవారందరు సమానులే; సంఘ సర్వజనులను సంఘములను గలసి మాజాతి కొరకు అనేక కష్టాలను కలుగజేయుచున్నందులకు చాలా వందనములు.

మాజాతియందు కొన్ని సంఘములు స్థాపింపబడినవి "ఆర్య ఉపకారసభ" యున్నవారు పనిచేయుచున్నను మాకు మీయందు మిక్కిలి నమ్మకము లేదని తెలియజేయుచున్నాము. పంచములు మమ్మేలుకొని తమ ప్రత్యేకముగా దేశకాలములకు తగిన పనులు చేయుచున్నారము.

యువరాజుగారి ప్రయాణము

శ్రీ యువరాజు వాలాషాన్ మేజర్ జనరల్ ప్రిన్సు అజంజాబహాదర్ గారు త్వరలో సాలారుజంగు వారిని సందర్శించుటకు యూరపు ఖండము చేరుకొనుటకు బొంబాయి పోవుదురని తెలియుచున్నది.

జిల్లాల వార్తలు

ప్లేగు తగ్గుచుండుట

భువనగిరి

(స్వకీయ విలేఖరి)

ప్లేగు వ్యాధి

దినదినము ఎండలు ముదురుచున్నవి పదిపన్నెండు దిన ములనుండి కేసులేమియు కాలేదు ఈ సంవత్సరాది వెళ్లగనే గ్రామములోనికి చేర గొందురు

గిర్దావరుగారిచే మాఫ్రాజు

భువనగిరి సమీపమందున్న అనాజిపురం దెహాత్ చేసిన మాఫ్రాజును గురించి గిర్దావర్ గారు వెళ్లిరి భోయీలు రు(౩౫)సును గ్రామస్థులందరు కలిసి రు (౩౦)లను తీసికొనుటకు సిద్ధము గానుండినను తామతామన్న పేరనో ఎక్కువ రూపాయిలిమా ప్రమే దుర్యాణాఫ్రాజు కంచేసికల్పిరి ఇందులో ఏమిరహ స్యమున్నదో? ఒకపటేలును (అక్కడి రెడ్లంతా పటేండ్లేఅందు లో కొక పటేలును) విచారించగా నిజమైనధరకు మాఫ్రాజుచేసిన లో కేశవార్లమామూల్లు గిర్దావర్లమామూల్లు అంతకన్న పెద్ద అధికారిమామూల్లు ఎక్కడినుండి వెళ్లునని చెప్పిరి సేఠారాహ ఫ్రాజు ఎంతకు కరంటయినదో తెలియదు

జాగీరులో మాఫీ

శ్రీరాణీ యశోదాబాయిగారి జాగీరులో చేరిన గంగా ఖేడులో ౧౩౪౪ ఆదినారి కిస్తీలో రూపాయికి రెండణా లచొప్పున మాఫీచేయుటకై గంగాఖేడుతహసీలుకు ఆజ్ఞయొస గినట్లు తెలియుచున్నది.

హత్యలు!

వరంగల్లుజిల్లాలోని తహసీలుఖమ్మంలో యిద్దరు అర బ్బులు ఏదోవిషయములో అభిప్రాయభేదములుకలిగి ఒకడు ఇంకి బాకుతో ఎకాయెకిని కనుకులాగుకొనునట్లు పొడిచెను పంచ నామాఅనంతరము పోలీసువారు హంతకుని అవాలతులో చా లాను చేసినట్లు తెలియుచున్నది

రాయచూరుజిల్లాలోని చిన్నధనోని రాలను గ్రామము లో దయాపేట్ నాగారెడ్డి అనువాడు తనభార్యయగుసర్వమ్మ ప్రకోపముతో చేతితో ఒక దెబ్బకొట్టగానే ఆమె మరణించెనట ఇందుకుగాను నాగారెడ్డిని చాలాను చేసిరని జిల్లా పోలీసువారు తెలిపినట్లు తెలియుచున్నది

రాయచూరుజిల్లాలో మొహెకల్ బిచ్చాల్ అను గ్రామ వాసుడు తనకన్నతల్లితో తగవులాడి తల్లిని పశువుపాకములోనే ఫుల్లును లోపలికి తో త్రోస్సి ప్రాణముల తీసినట

పులి భయము

మెదకజిల్లాలోని అందోలుతాలూకాలో మాంజీకే శీ మామిడ్గి గ్రామములో కొన్ని రోజులనుండి ఒక పెద్దపులిఊరిలో తిరుగుచు, మనుష్యులనుగా యాపరమువు, లంబడివారల గుడిసె లలో జొరబడి ముగ్గురు పిల్లలనెత్తుకొనిపోయినట్లును పశువులను లెక్కలేనన్ని టిని చంపినట్లును పెద్దపులి సాయంత్రము అయిన దగ్గరిఅడివిలో ఉ న్నట్లు తెలుపుచున్నారు గ్రామవాసులు ఈభయమువలనగాను సాయంత్రముకాకముందే తలుపులుబిగింతురట, మరి కేరేపల్లె వారుకొందరు రెవెను కొని దారిదరులయుట మానుకొన్నట్లు తెలి యుచున్నది.

సత్యనారాయణ వ్రతము

౧౯౩౫ జనవరి నెలాఖరు ౧౩౪౪ ఫ. తారీఖున ఆర్మూరు తాలూకాలోచేరిన ఆలూర గ్రామస్థులగు శ్రీయుత కల్వకుంట గోవిందరావు రాంచెంద్రరావుగారి గృహమందు శ్రీసత్యనా రాయణవ్రతమహోత్సవమును నిశ్చయించినందున పల్లెప్రదే శములందుండి వారిబంధుమిత్రులందిచ్చేసిరి సుమారు ౧౧గం టలవరకు సమస్తమంగళవాద్యములతో శ్రీ సత్యనారాయణ స్వామి పూజజరిగెను భోజనానంతరము తాంబూలములగంధ పుష్పగీతాదులచే బరిష్కృష్టిఁబొందిరి సాయంత్రము ఆర్మూరు తాలూకాలోచేరిన కథలాపూర గ్రామస్థుల శైవాచారసంప న్నులగు బ్రహ్మశ్రీవ్యాఘ్రముకొంత గంగాధరశర్మలు శ్రీ సోమ వారవ్రతమహాత్మ్యముగల వీర శైవనిబంధనాటకము ప్రదర్శ నము గావించిరి

హనుమజ్జయంత్యుత్సవము

ఈయువనామసంవత్సర చైత్రశుద్ధ ౯ మొదలుకొని పౌ ర్ణమివరకు అర్మూరుమామిళ్లపల్లి భజన మండలివారు స్థానిక ప్రముఖులసహాయముచే గత సంవత్సరమువలెనే సుందరముగ ప్రమీపమందున్న శ్రీహనుమజ్జయంత్యుత్సవము జరుపగలరు కా వున హైందవసోదరులంతాయీ తెంచి భక్తసమూహముజరుగులో పురాణ, హరికథ, భజనలయందు పాల్గొని తీర్థప్రసాదముల స్వీకరించి సమాజమువారిని కృతార్థుల జేయుదురని మండలి వారిప్రార్థన

వచ్చువారలకుమార్గము జక్రేనిజామాబాదుస్టేషన్ దిగి తే అక్కడినుంచి అర్మూరికి సర్కారుబస్సులు దొరుకగలవు

సర్కారీ దవాఖానాపరిపాలనము

మెదకజిల్లాలోచేరిన మెదక్ క్రైస్తవమిషనులో గలవార ళందరు వెదక్ దక్కన్ హాస్పిటల్ సుమారుస్థలమునకు ఉద్యోగపదవిలోనుండి మానుకోనిరివన్న తరువాత చేసి ఆఖరు తహశీల్ వారాతో ట్లుకూలి సర్కారీదవాఖానా ఆమలు చేయవలెనని తదంతికలదు

ఖైదీ పారిపోవుట

వరంగల్ జిల్లాలోని లింగాల గ్రామస్థుడగు యాకూ మియ్యా కళ్యాణుడను అనువాడు వీదోనేరములో సదర్ విచా రణకొరకై పెద్ద సదర్ అదాలతు మెదకుకు పంపబడి విచార ణానంతరము తిరిగి వరంగల్లుకుపోవుచుండి, దారిలో మాట్లా డిలో తెంబడియున్న రక్షకభటుని కంటిలోమట్టికొట్టి కళ బడినందు పారిపోయెనట ఇంతకుముందు మూడుసంవత్సర ముల శిక్షననుభవించుచున్న సందర్భములోకూడా ఇతడు యొకసారిపోగా (చివరకు) యిండియాలో పడికి పట్టుకొనిరి ఇప్పుడుకూడా పారిపోయినాడని దొరకలేదని తెలియు చున్నది

(గంటి పేళచూడుడు)

అజంతా చిత్రముల గూర్చి ఉపన్యాసము

మధుర విజాంప్రభుత్వమువారిక్కడ అర కాలుకు అధ్య క్షులగు జి యాజ్దానిగారు ముస్తాలిరానన్న మెమోరియల్ హాలులో సికింద్రాబాదు మహాబూబుకాలేజీ విద్యార్థులకు అ జంతా చిత్రములగూర్చి ఈ గురువారము సాయంకాలము ౬ గంటలకు ఉపన్యసించెదరని తెలియుచున్నది

స్థానిక వార్తలు

శ్రీత్యాగరాజోత్సవములు

౨౪-౧౦-౪౮ ఆదివారము సాయంకాలము ౬|| గంటలనుండి ౮ గంటలవరకు పి. యస్. శేషగిరిభాగవతార్ గారిచే ఉపాఖ్యాన హరికథాకాలక్షేపము తమిళములో జరిగెను. పిమ్మట సంగీతపండితులని అనిపించుకొన్నవారు రాత్రి ౯ గంటలనుండి శ్రీయుత చిట్టా పురుషోత్తంగారు మరియొక సారి హరికథాకాలక్షేపము చేసిరి.

౨౫-౧౦-౪౮ సోమవారము మధ్యాహ్నము పేదలకు అన్నదానము చేయబడెను. సాయంకాలము సరిగా ౬|| గంటలనుండి రాత్రి ౯ గంటలవరకు సుప్రసిద్ధ ఫిడేలువాద్య నిపుణులగు శ్రీయుత ద్వారం వెంకటస్వామినాయుడుగారి ఫిడేలువాద్యము అత్యధికమైన ఆనందముకొనగూర్చెను. ద్వారం వెంకటస్వామినాయుడుగారి గొప్పతనము ఇదివరకే సుప్రసిద్ధమైనది. ఫిడేలుపైవారికిగల నేర్పును మెచ్చుకొని శ్రీశ్రీ గద్వాల మహారాణి ఆదిలక్ష్మీదేవమ్మగారు వారికినూటపదహార్లు విచ్చినట్లు దివాన్ బహదర్ యస్. అరవముదయ్యంగారు ప్రకటించిరి. పూర్వపు నగరకొత్వాలుగారు అగు రాజాబహద్దర్ వెంకటరామారెడ్డిగారు అరోగ్యప్రత్యేకముగ వచ్చియుండిరి.

బాలసాసిపుల్లయ్యగారు మృదంగము వాయించిరి. వెంకటస్వామినాయుడుగారు తోడిరాగములో ప్రత్యేకమైన ప్రజ్ఞను చూపించిరి. వారువాయించిన అన్నిరాగములును మనోహరమై సభికులను మైమరపించియుండినవి. వారితోడిరాగము ఇక్కడి వినిపించనట్టి ఆనందముకొనగూర్చినవని చెప్పవలసియున్నది. శ్రీశ్రీ గద్వాలరాణిగారి బహుమతిని ప్రకటించినవెంటనే అరవముదయ్యంగారు ద్వారంవెంకటస్వామినాయుడుగారికిపూలహారము వేసిరి. వెంటనే సభికులు పూలమాలలతో నాయుడుగారికంఠము నలంకరించిరి. వాద్యమువాయించుట పూర్తియైనపిమ్మట సభికులు [illegible] అన్నిరోజులకంటె యెక్కువ ఆనందమును అనుభవించితిమని అనుకొనిరి.

రజతోత్సవపు నిధి

ఏరాష్ట్రముగాని, సంస్థానముగాని ప్రభుత్వముగాని కేంద్రరజతోత్సవఫండుకు చెల్లించిన మొత్తములో మూడింట రెండు పాళ్లు ఆరాష్ట్రముయొక్క సరిహద్దులలో చెప్పబడిన ఉద్దేశ్యములకై ఖర్చుచేయబడుటకు తిరిగి ఆరాష్ట్రమునకు, సంస్థానమునకుగాని ప్రభుత్వమునకు యివ్వబడును. నిష్కర్షగా యెంత భాగమునియ్యబడునో చెప్పబడుటకు సాధ్యముకాకపోయినను, ఈమొత్తపుసందర్భములో గాని అదినాటిలో ౨౦పాళ్లకంటె తక్కువ ద్రవ్యము గ్రహించబడదు. కొబట్టి ఈ ఫండుకు చెల్లుబడులు చేయువారికి సులభముగునని మద్రాసు ఆర్థిక శాఖలో [illegible] రజతోత్సవ ఫండు యొక్క గౌరవకార్యదర్శిగారు తెల్పినసంగతిని మ. ఘ. వ. నిజాంప్రభుత్వ వార్తాశాఖవారు ప్రకటించినారు.

రజతోత్సవపు నజరానాల నిషేధము

మ. ఘ. వ. నిజాంప్రభుత్వ ప్రకటనశాఖవారిట్లు తెలియజేయుచున్నారు —

రజతోత్సవసందర్భమున ఇండియాలో వ్యక్తులుగాని సంఘములుగాని సంతోషసూచకములగు వినతిపత్రములను సమర్పించకూడదని జార్జి చక్రవర్తిగారియిచ్ఛ. ఈసందర్భమున వారికి నజరానాలుకూడ యియ్యరాదని తీర్మానింపబడినది కాబట్టి ఇండియాప్రభుత్వమువారు యింగ్లండునకుపంపుటకై వినతిపత్రములనుగాని నజరానాలనుగాని తీసికొనజాలరు

గ్రామోద్ధరణ వారము

పట్నవాసులలో గ్రామోద్ధరణవారము యీ క్రిందివిధముగ జరుగునట్లు ప్రభుత్వ వార్తాశాఖవారు ప్రకటించి

౧౯౪౮ అక్టోబరు ౨ వ తేదీ ఉదయము ౭ గంటలనుండి ౯ గంటలవరకు గ్రామవీధులను పరిశుభ్రము చేయుట అదేరోజు రాత్రి ౭ గంటలు మొదలు ౧౦ వరకు మద్యనిషేధమును గురించి ఉపన్యాసములనుగూర్చి నాటకప్రదర్శనము.

౩వ తేదీ సాయంకాలము ౪ గంటలనుండి ౫|| గంటలవరకు ఆటలపోటి, మారుదినము రాత్రి ౭ గంటలనుండి ౯|| గంటలవరకు మలేరియానుగూర్చి సినిమాప్రదర్శనము,

౪వ తేదీ ఉదయము ౭ గంటలనుండి ౯ గంటలవరకు ఆరోగ్యము శిశురక్షణములను గూర్చి ప్రదర్శనములు సాయంకాలము ౪ గంటలనుండి ౬ గంటలవరకు పశుప్రదర్శనము రాత్రి ౭ గంటలనుండి ౧౦ గంటలవరకు పశువైద్యమునుగూర్చి ఉపన్యాసము, ప్లేగునుగూర్చి సినిమాప్రదర్శనము.

౫వ తేదీ సాయంకాలము ౩ గంటలు మొదలుకొని ౪ గంటలవరకు ప్రసవము, శిశు రక్షణలనుగూర్చి ఉపన్యాసము సాయంకాలము ౪ గంటలు మొదలుకొని ౬ గంటలవరకు శిశుప్రదర్శనము శిశువైద్యము ౬ గంటలనుండి ౭ గంటలవరకు బహుమతిప్రదానము ౭ గంటలు మొదలుకొని ౯|| గంటలవరకు వ్యవసాయమునుగూర్చి నాటకప్రదర్శనము.

ఆర్థిక శాఖవారి ఆజ్ఞ

౧౯౪౮ అక్టోబరు ౨౪వ తేదీ

మ. ఘ. వ. నిజాంప్రభుత్వమువారి ఆర్థికశాఖవారు గనులశాఖయొక్క అధ్యక్షునకు (నాజం) మ. ఘ. వ. ప్రభువుగారి ప్రోద్బలముపై సురరయొకరికి నూర్చినట్లు యంబార్పు మెంటు ప్రాపి సంతకము చేయుటకు అధికారమిచ్చు విషయమై [illegible] పంప్యము లేకయుగలయాజ్ఞను గావించినారు.

గోలకొండ పత్రిక
శ్రీభావనామ సం॥ ఫాల్గుణ బ॥ ౧
గురువారము

హోలీ

నేడు మనహిందువుల పండుగలలో కొన్ని ప్రాచీనులచే యేయర్థముతో ఉద్దేశింపబడెనో ఆ అర్థమునకు దూరములై, నిస్సారములైన, కొన్ని సందర్భములలో ప్రమాదకరములును నైన ఆచారవ్యాపారములుగ పరిణమించిపోయినవి. గణేశ చతుర్థినాడు యెవరిచేతనైన తిట్లుతినిననేగాని పండుగ పరిపూర్ణముగాదని తలచువారు కొందరు గలరు. వారు యితరుల యిండ్లవాకిళ్లముందున, వీథులయందును పత్తేరుకాయలు, ముండ్లు చల్లి పాదములకు బాధకలిగించుదురు. ఇండ్లపై రాళ్లు రువ్వుటయు కొన్నియెడలగలదు. ఇట్లే భోగిపండుగనాడు యేదోయొకవిధముగ వేకువజామున మంటలుపెట్టుట శ్రేయస్కరమనితలచి దరిద్రుల గుడిసెలనుండి కొట్టియాకులు, వెదురుగడలు మున్నగునవి లాగి తీసికొనిపోయి మంటలుపెట్టుదురు. దీపావళిపండుగలో వివిధరకముల మందుదినుసులనుకాల్చి గాలినంతయు అనారోగ్యకరమగు పొగలచే నింపించుటయేగాక దేశద్రవ్యమునంతయు విదేశములకు రవాణాచేయుచున్నారు. హోలీకూడ యీవరుసలోచేరినది.

హోలీనాడు వీథులలో నడవదలచినవారు తమ తెల్లనిగుడ్డలపై రంగునీళ్లుచల్లబడినను, తమశరీరములపై మట్టి, దుమ్ముపోయబడినను నోరుమూసికొని పోవలసియుండును. దానికి సమ్మతించనివారు తలుపుబిగించుకొని యింటిలో కూర్చుండవలసియుండును. రంగునీళ్లుచల్లుకొనుట ఒకయుల్లాసకరమైన అనవచ్చునుగాని, మట్టిచల్లుకొనుట రాళ్లురువ్వుకొనుట యిదియేమియుల్లాసము? రంగునీళ్లుచల్లుకొనువారైనను, అందుకునమ్మతించి సంతోషించు యేతమమిత్రులపైననో పరిచితులపైననో చల్లుకొనిన బాగుండును కాని వీథిలోపోవువారందరిపైనను చల్లుట కొన్ని సందర్భములలో లేనిపోని సంఘర్షణలకు అవకాశముల నిచ్చును. ఈదురాచారకుచేష్టలవలన హోలీ గతబుధవారమునాడు నగరమునను, జిల్లాలలో ఒకచోటను జరిగిన దుష్ఫలితముల వార్తలుగలవు. ఈహోలీ పేరుతో కొన్నియిండ్ల తలుపులు ఊడగొట్టుటకు దుష్టులుయత్నించిరి, కొన్ని యిండ్లలో రాళ్లు దుమ్ముపేయబడినవి ఇట్టిపనులు కొంచెమునహనముగల హిందువులయెడ జరిగినచో వారు "యేమైన నోరెత్తినచో హిందువులకుహిందువులకు పోట్లాటయగును అది అసభ్యముగనుండును." అని ఊరకుందురు. అదే యెవరైన సహనములేని యితరమతస్థుడగుచో మత ద్వేష చర్యయను కొనును పెద్దవారలుచేయు కుచేష్టలనుపిల్లవాండ్రు చూచినేర్చుకొని ఆచరించుటయు దానివలన దుష్ఫలితములు సంప్రాప్తమైనపుడు ఆత్మరక్షణాశక్తులగుటచే -వినాశ మొందుటయు — యివియా పండుగసమయమున జరుగవలసినవి? పండుగయనిన దరిద్రులకు యిచ్ఛాపూర్వకముగా కష్టము కలిగించి దుఃఖపెట్టుటయా!

హిందూమతముపేర నేడు మనహిందువులలో కనబడుచున్న ప్రమాదకరములగు, ఆచారములనదుశ్చేష్టలను పారద్రోలుటకై సంస్కరణముజరుగవలసిన అవసరమెంతయేనిగలదు. హిందూమత క్షేమాభిలాషులు యీమతములోనికి ప్రవేశించివకలువువంటి ఈదురాచారములను త్వరలోతీసివేసిననేగాని మతబలముస్థిరముగ నుండజాలదు. మతప్రచారకులు, పౌరాణికులు శాస్త్రవేత్తలు అస్పృశ్యులనుచుతమసోదరులనుకొందరిని నీచులనుగనేనుంచుటకై యత్నించుట మానిహిందువులపండుగలతత్త్వములను పామరులకు తెలియబరచి మతమును సంస్కరించుటయందు శ్రమపడిన హిందూజాతికిని తద్వారాదేశమునకును గణింపదగిన సేవచేసినవారై సంఘమునందు ఉపయోగముగలవారుగనుండగలరు.

హైదరాబాదు హరిజనసంఘ ప్రచారము

హైదరాబాదు, మార్చి ౨౧ —

హైదరాబాదురాష్ట్రీయ హరిజనసంఘ కార్యదర్శులగు శ్రీయుత[illegible]గారు షుమారు ౧౫రోజులు వీరు బాంకేము పర్భని, నిజామాబాదు మెదకుజిల్లాలందు ప్రచారముసలిపి హైదరాబాదుకు తిరిగివచ్చిరి వారు దిగువ పట్టణములందు హరిజన సంఘములను స్థాపించిరి

జిల్లా సంఘములు

బీదరుజిల్లాసంఘము ఉద్గీరునందు స్థాపింపబడెను ఈ సంఘమునకు శ్రీయుతులు నగరాజప్ప హైకోర్టువకీలుగారు అధ్యక్షులుగను, మాణిక్యరావుగారు కార్యదర్శిగను యెన్నుకొనబడిరి

తాలూకా సంఘము

హింగోలీ తాలూకాయందు శ్రీయుత జి ఎస్ శంకరరావు ఇంజనీరుగారి యాజమాన్యమున తాలూకా హరిజనసంఘము స్థాపింపబడెను.

శాఖ సంఘములు

చాకూరునందు కూడ హరిజన సంఘము స్థాపింపబడెను. ఈసంఘమునకు శ్రీయుతులు గణేశరావు హైకోర్టువకీలుగారధ్యక్షులుగను సంగప్పస్వామి వకీలుగారు కార్యదర్శులుగను నియమింపబడిరి

పర్బనీయందుస్థాపింపబడిన హరిజన సంఘమునకు శ్రీయుతులు పూరణలాలుగారు అధ్యక్షులుగను, నాగనాధప్పబాలందేశాయిగారు కార్యదర్శులుగను యెన్నుకొనబడిరి

హరిజన పాఠశాలలు

హింగోలీ, చాకూరులందు రెండు హరిజనపాఠశాలలు స్థాపింపబడెను

నగరమునందుగల హరిజనహాస్టలునకు వివిధ ప్రదేశములనుండి అనుగుణ హరిజనవిద్యార్థులను కార్యదర్శులు తీసికొనివచ్చిరి (ఆంధ్రపత్రిక)

సభకు అనుజ్ఞ కోరబడుట

విద్యావిధాన సంస్కరణమును గూర్చి చర్చించుటకై ఆదివారము మార్చి ౨౪వతేదీనాడు ఆతేళ ఆంధ్రసంస్థల తరఫున బహిరంగసభనొకదానిని జరుపుటకై ఆంధ్ర జన కేంద్ర సంఘ కార్యదర్శి వకరలోకయ్యగారిని అనుజ్ఞ కోరియుండిరి. ఈవిషయమును ప్రభుత్వమువారికి తెలియజేయుటవల్ల యిం[illegible] [illegible] అనుజ్ఞ [illegible] [illegible] తెలియుచున్నది.

నిజాం రాష్ట్రీ సైనికమంత్రి నియామకము

ఇటీవలనే కీర్తిశేషులైన సైనికశాఖా మంత్రిస్థానములో యెవరునియమింపబడెదరు అనుప్రశ్న నేటి హైదరాబాదు పండరంతటను ముఖ్యవిషయమైయున్నది అధికారులలో అనేక ప్రముఖులపేర్లు వినబడుచున్నవి. ప్రభుత్వమహాసభయందుపదవికై నవాబు అలీనవాజుజంగుబహాదూరు, రాజాశ్యాంరాజ్ బహాదూరు, నవాబు హాయాత్, రాజాబహదూరు [illegible] సర్‌నిజామతుజంగుబహాదూరు లనుపేర్లు వినబడుచున్నవని ప్రతీతి గలదు. ఇటీవలనే మహాసేనానియైన ప్రభుత్వమహాసభయందు యీముఖ్యస్థానమునర్పించవచ్చునియు, అలాగే దానంతరము సర్‌నిజామతుజంగుబహాదూరు పదవిపై నియమించుటకు నిశ్చయమైనట్లును యెరుకొనబడుచున్నది

ఇంకొకవిషయమేమనగా ప్రభుత్వసభవారు సర్‌నిజామతుజంగుబహాదూరు గారిని పదవిపై నియమింపబడుట కొన్నాళ్లనుండి యెవరికి తెలియనిది గాదు. దానివలన సంపర్కము, తదుపరి ప్రభుత్వ తరఫు నియోజింపబడుచున్నదనియు దూరముగా తెలియుచున్నది. మొత్తముపై ప్రభుత్వపక్షమునుండి ప్రజలాభిప్రాయముతో నిరీక్షించుచున్నారు. —ఆంధ్రపత్రిక

రహస్య రక్షక శాఖ కృత్రిమ ప్రతినిధి

నిజాం ప్రభుత్వ ప్రకటన

ఒక ప్రభుత్వ ప్రకటనవలన ఇట్లు తెలియుచున్నది

హైదరాబాదు, మార్చి ౨౧ —

దీక్షామహమ్మదు అలీఖాను అను నొక యువకుడు దేశములోని వివిధరాష్ట్రములందు సంచారము చేయుచున్నాడు. తాను సి. ఐ. డి. శాఖ ప్రతినిధి యనియు, పిష్టల్ కార్డులను పరిశీలించుననియు తెలుపుచు పోలీసుఅధికారుల అనుమతితో ద్రవ్యము రాబట్టుకొన ప్రయత్నించుచున్నాడు. ఇతడు గతసంవత్సరము అక్టోబరు నెలలో ఒక్కొక్క నగరమున కేగి తాను సింధు సి. ఐ. డి. శాఖ శ్రీ ఖాన్ బహదూర్ ఫిరోజ్ గారి తరఫు [illegible] సందర్భమున పోలీసుఅధికారులను [illegible] [illegible] పోలీసు అధికారులకు విశ్వాసము కలిగింప యత్నించెను. కాని సింధు సి. ఐ. డి. శాఖవారి వివరములు కోరగా, వారు తరఫు శ్రీ ఖా. ౧౯౩౮ [illegible] తరఫు [illegible] నియమింపబడలేదనియు అవిశ్వసనీయమార్గముల నవలంబించుటచే నిరాకరింపబడెననియు యీ సి. ఐ. డి. హైదరాబాదుసంస్థానము [illegible] ప్రభుత్వములలో [illegible] [illegible] (ఆంధ్ర)

కాలమాన నివేదిక

౧౯౩౮ మార్చి ౧౬వ తేదితో అంతమగువారము

శీతోష్ణములు

ఈవారములో ఉష్ణముగానుండెను గాలిలో తేమతక్కువగానుండెను ఆకాశము నిర్మలముగానుండెను

పైరు

రబీకోత పూర్తికావచ్చుచున్నది తాబీకి పిరుగటుట కలుపుదీయుట జరుగుచు నేయున్నది మెదకు, నిజామాబాదు నల్లగొండలలో కొన్నిచోట్లలో యీపైరుకు రోగము తగిలినది.

ఖరీఫ్ భూములు కొన్ని చోట్లలో దున్నబడుచున్నవి.

మేత, నీరు

గుల్బర్గా, రాయచూరుజిల్లాలలో కొన్నిచోట్ల పశువుల మేతయు, రాయచూరులో కొన్ని గ్రామములలో త్రాగుటకు నీరున్ను తక్కువపడినవి వరంగల్లు కరీంనగరు, ఆదిలాబాదు మెదకు, నిజామాబాదు మహబూబునగరు, నల్లగొండ శూరపేట, గుల్బర్గా, ఉస్మానాబాదు, రాయచూరు, బీదరుజిల్లాలలో పశువులవ్యాధి ప్రబలియున్నది

ధాన్యముల చిల్లర ధరలు

గోధుమలు [illegible] [illegible]

[illegible]

విస్తృత విద్యా విధానములోని గొప్ప లోపము

ఉర్దూ మాతృభాష కాని వారికి కష్టనష్టములు

విద్యావిధాన సంస్కరణమును గూర్చి ప్రజావిద్యా మహాసభ వారి యభిప్రాయము

[illegible]

ప్రారంభవిద్య

[illegible]

సెకండరీపాఠశాలలో గ్రామపాఠశాలలు పట్టణపాఠశాలలు రెండు విభాగములు. గ్రామపాఠశాలలో వ్యవసాయము పట్టణపాఠశాలలో చేతిపనులను నేర్పవలెను. ... సూచించినారు. ... విద్యాలయమును గాని, యేర్పాటుచేసిగాని సృష్టింపబడవలెను. స్వయంసంపూర్ణమగు సాధారణవిద్యనే ఈ మాధ్యమిక పాఠశాలలలో నేర్పుటమంచిది. వ్యవసాయమునో లేక చేతిపనులనో వీటిలో యెవరుగాని యేదో యొకదానిని అవసరముగా నేర్చుకొనునట్లు విధించినయెడల దేనివైపు బుద్ధిమొగ్గునో దానివైపుపోవుదురు. సెకండరీవిద్య మొదటిసంవత్సరములో ఉర్దూ నిర్బంధభాషగా నేర్పవలెను. ఉర్దూ మాతృభాషగా లేనివారికి ఆజిల్లా మాతృభాష నిర్బంధముగ నేర్పబడవలెను. రెండవసంవత్సరము యింగ్లీషును అందరువిద్యార్థులకును నిర్బంధభాషగా నేర్పవలెను. శాస్త్రేతరవిషయములన్నియు జిల్లాభాష అనగా విద్యార్థుల మాతృభాషలోనే బోధింపబడవలెను. శాస్త్రీయ విషయములను కూడా స్థానిక భాషలలోనే విషయములను బోధించవలయునని చెప్పిరి. ఈ రాష్ట్రము యొక్క జనసంఖ్య ... లక్షలయుండి మాత్రమే ఉర్దూ మాతృభాషగా గలవారు ఉర్దూ రాజ్యభాషయే కావచ్చును. యూనివర్సిటీ హిందూస్థానీయువకు యెప్పుడో ఒకనాడు అదిసాధారణభాష కావచ్చును కాని తక్కిన ప్రధానమాతృభాషలను మాని ఉర్దూకు స్థానమిప్పించవీలులేదు. రాజభాషను నేర్చుకొనవలెనను న్యాయమువలనే మాతృభాషలోనే విద్య నేర్చుకొనవలెనను న్యాయము బలవత్తరమైనది. హైదరాబాదు ఉర్దూలో ఫార్సీ అరబ్బీ లక్షణము లెక్కువ కాబట్టి యీఉర్దూ మాతృభాషల స్థానమును ఆక్రమించరాదు. ఈవిషయమున పరిపాలనలో క్షేమము అనుసాపువల్లగాని, రాజకీయముగ అనుకూలము నుపాయువల్లగాని మాతృభాషల స్థానమున ఉర్దూ చొరరాదు. ఉర్దూ మాతృభాషగా గలవారు తగినసంఖ్యలో యున్నచో వారికై ఉర్దూలో విద్యనేర్పుటకు ప్రత్యేకముగ పాఠశాలలను ప్రభుత్వమువారు పెట్టవచ్చును. లేక ప్రయివేటుగను అట్టిపాఠశాలలను పెట్టినచో ప్రభుత్వమువారువారికి ఉదారముగ సహాయము చేయవచ్చును. లేక ఒకేపాఠశాలలో మాతృభాషలతోపాటు ఉర్దూలోను విద్య బోధించు యేర్పాటుచేయవచ్చును ఎట్లైనను మాతృభాషలలో విద్యనేర్పించవలెనను న్యాయమునకు భంగము కలుగరాదు ఎవరుసాహిత్యశాస్త్ర విద్యలను తమమాతృభాషల ద్వారమే తెలుసుకొనవలెనని నిర్ణయించినవారికే విశ్వవిద్యాలయము సహాయపడుటకై యేర్పడునుగాని హెచ్చుస్థానముగాని అధికారమిచ్చుట మంచిదిగాదు ఇన్నియొక్కవ మార్గములు యీయావిషయములలో రావలెనుఅని నిర్ణయించవచ్చును. విద్యావిషయములలో విద్యార్థి గొప్పవంశములోనుంచి వచ్చినవాడా, అతని పూర్వులస్థితి యేమిటను విద్యార్థులలో భేదములను బట్టిభేదముచేయక అందరికిని సమానఅవకాశములనుయియ్యవలెను.

కలిజియేటువిద్య

సెకండరీవిద్యలో వృత్తివిద్యయును విద్యార్థికి అభిమానము కల్గించుటకై యేర్పాటుచేయుట సమ్మతమేకాని కలిజియేటుదశ యెంతవరకు సెకండరీదశలో ఒకభాగము చెందుచున్నదో సందేహము. కలిజియేటుదశలోకూడ మాతృభాషలలోనే విద్యనేర్పించవలెను. ఏవిషయములోగాని అట్లు సాధ్యముకానిచో ఇంగ్లీషులో నేర్పవలెను. కాని పరీక్షలో మాతృభాషలో ప్రత్యుత్తరములు వ్రాయుటకు సమ్మతించవలెను. నాగపూరు విశ్వవిద్యాలయమునందును యితరవిశ్వవిద్యాలయములందును యిట్లేచేయుచున్నారు. సెకండరీ, కలిజియేటువిద్యలకు సంబంధించినయేర్పాటులు విచారించుటకై ఒకబోర్డును అప్పగించుట మంచిదని ప్రభుత్వమువారికిసూచన. ఈ బోర్డులో అవధికారులపక్షమునకూడ కొందరు ప్రతినిధులుండుట మంచిది. అంతేగాక అన్నిమతస్థులవర్గముల తరఫునను ప్రతినిధులుండునట్లు శ్రద్ధవహించవలెను.

విశ్వవిద్యాలయదశ

సర్కారు ఉద్యోగములకు యిరిటమందిచాలునని యోచించక ఫలానివిద్యార్థికి వంశపరంపరాగతబుద్ధిని బట్టిచూచి విశ్వవిద్యాలయములో చదువుటకు అర్హతలేదనియో——చెప్పి—— విశ్వవిద్యాలయములో చదువువారిసంఖ్యను తగ్గించరాదు. పారిశ్రామికవిద్యలను, వాణిజ్యవిద్యను, యితర వృత్తులవిషయములను నేర్పువిద్యలను నేర్పుటకు యేర్పాట్లు చేసినచో పరిశ్రామికాభివృద్ధికూడ ప్రారంభమైనచో యిప్పుడు వృత్తివిద్యలు నేర్చుకొనుటకు యేర్పాట్లులేనికారణముచే విశ్వవిద్యాలయములో చదువువారు అప్పుడు వృత్తివిద్యలకుపోగలరు. విశ్వవిద్యాలయములోకూడ మాతృభాషలలోనే విద్యనేర్పించవలెను. ఉర్దూ రాష్ట్రము యొక్క అధికారభాషయైనను, అదిగొప్ప సాహిత్యక విద్యావిషయములలోగాని. అనేకవిధముల వ్యవహారములకు తగియుండుటలోగాని దానితోడి రాష్ట్రభాషలకంటె గొప్పదికాదు. బ్రిటిషిండియాయందున్న సంస్థానములన్ని ఒకటిగా ఫెడరేషనులో చేరబోవుచున్నవి. కాబట్టి హైదరాబాదును ప్రత్యేకనిర్బంధ రాష్ట్రముగ లెక్కపెట్టరాదు. ఈయంశములన్నిటిని గమనించి యీరాష్ట్రములో చదువుకొన్నవారు బ్రిటిషు యిండియా

నిశ్చయముగ వెనుకబడుటకై విశ్వవిద్యాలయములోను ఇంగ్లీషు నేర్పుచుటవలెను కాని రీతులలో మాతృభాషలోగాని యింగ్లీషులోగాని ఉత్తరములివ్వునట్లు చేయుట మంచిది.

ద్విముఖవిధానము

విద్యాశాఖవారు ఉర్దూవ్యాప్తికై యెన్ని ప్రయత్నములు చేయుచున్నను ఉస్మానియాయూనివర్సిటీ పరీక్షకంటె ఎచ్. యస్. యల్. సి. పరీక్షయే జనులకు యెక్కువ ప్రియముగానున్నది. మొదటిదానిలో అంతయు ఉర్దూలోనే బోధింపబడునది. రెండవదానిలో యింగ్లీషుకు ప్రాధాన్యము. ఇంగ్లీషు ప్రొత్సాహమును పెరగనీయబోవు ఉస్మానియా విశ్వవిద్యాలయము పాఠ్యవిధానమున్ను సెకండరీ కలిజియేటు పాఠ్యవిధానమున్ను ప్రజలవిశ్వాసమును చూరగొని ప్రజలతనపిల్లలను ఉస్మానియావిధానమునకు పంపునట్లు వారికి ప్రోత్సాహింపగల్గితేనే గాని అంతవరకు యిప్పటిపద్ధతిని తీసివేయుట మంచిదికాదు.

ఈసంస్కరణముల విషయమున ప్రస్తుతము ఉండుపరిస్థితులనుగూర్చి యేమాత్రము ఆలోచించక వట్టిసామాన్యసూత్రములప్రకారము మార్పులుచేయుటకు మొదలుపెట్టినచో దేశభాషలలో విద్యచెప్పవలెననుమాట ఉర్దూలో విద్యచెప్పుటక్రిందికి పరిణమించును. యిప్పటికే అట్లుపరిణమించినది. ఇట్లే వృత్తివిద్యను నేర్పించవలెనని చెప్పి ప్రజలలో చాలమందికి విశ్వవిద్యాలయ విద్యవలని లాభములనులేకుండ జేయవచ్చును. ఇందువల్ల ఎవరో ఒకజాతివారులేక మతమువారు మాత్రము తమప్రస్తుతపుగొప్పదనము శాశ్వతముగానుంచుకొనుట యేర్పడవచ్చును. ద్విముఖవిధానము తీసివేయవలెనను పేరిట జనులలో అధికసంఖ్యాకులకు ఉర్దూలో విద్యనేర్చుకొనవలసిన నిర్బంధమేర్పడవచ్చును. ప్రభుత్వసంస్థలవలని లాభములను ప్రజలలో అన్నితెగలవారికిని లభించునట్లుచేయుట ప్రభుత్వవిధి.

తుదకు స్టేట్సు టు యీ అభిప్రాయముతో ముగించబడిన ప్రాథమికవిద్యవిషయమై యింతవరకు తగినంత ప్రగతి లేదు. విశ్వవిద్యాలయ విద్య యిదే అత్యధికము... ... నేర్పరచవలయును. గ్రామపాఠశాలలనుగూర్చిన కార్యమును రద్దుచేసినచేగాని విద్య అభివృద్ధిచెందజాలదు. గ్రామపాఠశాలలకు ఉదారముగా ద్రవ్యసహాయము చేయవలెను. ప్రజలఅభిప్రాయమును తెలియజేయుటకు అవకాశమిచ్చిన ప్రభుత్వమునకు ప్రజాపక్ష విద్యామహాసభవారి కృతజ్ఞత తెలుపబడినది.

మద్యపాన నిషేధము

హైదరాబాదుసేవాసంఘ కార్యదర్శి ఆర్. వి. సుబ్బారావు గారిట్లు తెల్పుచున్నారు:—

హైదరాబాదు శానిటోరియం కంపౌండునందు గత10-11 మార్చి ఆదివారములలో శ్రీ. మా. శం. భాగ్యరెడ్డిగారి ఆధ్వర్యమున, తోటి చెన్నప్ప, మరియు తోటి ఫకీరప్పగారలనుండి జీవితపర్యంతరము మద్యపానము నిషేధించునట్లు ప్రజలు కోరబడెను మహోత్సాహముతో అధికారిపటములు దీక్షకు చేతనే పూజింపబడెను, సభనుద్దేశించిన బ్రాహ్మణ, బ్రాహ్మణేతరమిత్రులకు ప్రసాదములు పంచిపెట్టబడెను. జనంతరము ధర్మోపదేశము చేయబడి, ఆహ్వానించబడిన భక్తులకు వందనము సమర్పించబడి సభచాలించబడెను.

సూచన:—మురికివాడలో అయిదుగురు వారుకొందరు, బీడీలు త్రాగుటను త్యజించుటకు నిశ్చయించుకొనిరి.

రజతోత్సవ నిధి

ఢిల్లీలో రాజప్రతినిధిదంపతుల రజతోత్సవనిధికి విరాళముగను ... రూ. ... హైదరాబాదు ప్రభుత్వమువారు ప్రకటించుచున్నారు.

సీతోసులో మలేరియా అనుభవించినవారికి క్వైనాలో నమ్మకము పోయినది —

కెగాలేనుండి మలేరియా అంతకంతకు తగ్గుటపోయి ఆకస్మికముగా హెచ్చుటకు ప్రారంభమైనదని వార్తచేరినది. పోయిన మలేరియా మరల మరలవచ్చుచుండుటచే రోగులకు క్వైనాలో విశ్వాసము పోవుచున్నది.

(౧౯-౧-3౭నాటి,టైమ్సు ఆఫ్ ఇండియా')

ఏవిషయమున జూచినను యిది క్వైనాకంటె మంచి ఫలితము నిచ్చునది

దీర్ఘకాలము బాధించు వరుసజ్వరములు, విడువక కాచుజ్వరములు—వీటిలో యెన్నిరకములు కలలో అన్నిరకములను అవిహానుఆంటిమలేరియా గోలీలు నయముచేయును. ఈగోలీలు తప్పక నయముచేయును. వాటివలనకలుగుఫలితము స్థిరమైనదనిరుజువుచేయబడినది. ఎప్పటికినిఒకసీసా దగ్గర వుంచోనుము.

ఈ ప్రత్యేకౌషధములో గులాంచా యక్స్ట్రాక్టు, చిరెటాయక్స్ట్రాక్టు, ఖాకీల్ యక్స్ట్రాక్టు, కార్డామోమిసెనా, సింకోనారబ్, కార్టు, యింకను యితర నిర్దోషములైన ఓషధులుచేర్చబడినవి. ఆర్సెనిక్, స్ట్రిచ్నెను, అకోనైటు మొదలగునవిదీనిలో చేరలేదు. క్వైనావలె చెవులుకల్లుటతప్పనిసరియైనవుడుయీమాత్రలుమిక్కిలిప్రయోజకరములు. స్త్రీలుగర్భవతులుగ నున్నపుడుగాని, ఋతుసంబంధ దోషములు గల్గియున్నపుడుగాని యీమాత్రలవాడవచ్చును. శిశువులకు బాలురకుకూడ వీనిని వాడుటవల్ల వ్యాధి లేకుండుటయేగాక లాభము గలదు

<table>
<tr><td>ఈ ప్రశంసా పత్రములను,

శిఫారసు జాబులను

చదువుము</td></tr>
</table>

కెరిల్లా, సిలోను

నేను యీగోలీలను మలేరియాచే బాధపడుచుండిన కొందరు కూలీలకిచ్చితిని. చాల ఆశ్చర్యకరముగ అవి పనిచేసినవి. జ్వరము రెండు రోజులలో తగ్గినది.

మలేరియావల్ల బాధ పడువాడెవడు నాకు కనిపించినను నేనతనికియీ మాత్రలను శిఫారసుచేయగలను.

సూపరింటెండెంటు

తాలాగవా సెనా యస్టేటు

బీహార్ సెంట్రల్ రిలీఫ్ కమిటీ

(మెడికల్ డిపార్టుమెంటు)

మోతిహారి

"మీరు బిహారుసెంట్రల్ రిలీఫ్ కమిటీయొక్క వైద్యశాఖకు మీ ఆంటిమలేరియాగుళికలను కావలసినన్ని యిచ్చియుండిరి. నాసహాయకులు వాటిని ఉచితముగా పంచిపెట్టిరి. నేనున్ను మలేరియాతగిలినవారికి వాటినిచ్చితిని అనేకరోగుల విషయములో యీ మాత్రలవల్ల తీక్ష్ణజ్వరములున్ను, అంతర్గత జ్వరములున్ను తగులుచుండుట మూడు రోజులలోనిలిచిపోయెను. దీర్ఘకాలమునుండియున్న మ లే రి యా కు కూడ యీ మాత్రలవల్ల నయము కనబడెను." "నాకుయీగోలీలవల్ల సంపూర్ణ సంతృప్తి కలిగినది."

యం.బి.బి.యస్. (బొంబాయి)

డిస్ట్రిక్టు మెడికల్ ఆఫీసరు.

ఛబు హైస్కూలు,

ఫూంటు అబు.

"మీ ఆంటిమలేరియా గోలీలు అమితాశ్చర్యకరములైనవి"

మెసర్సు జె. హెచ్. హావి

బొంబాయి

"నేను మీ ఆంటిమలేరియా గోలీలను వాడిచూచినాను, మంచి ఫలిత ముకల్గినది. మీ బిల్లుతో కూడా యీజాబు మీకందించువానిచేతికి మరి మూడు సీసాల నిచ్చి పంపుడు.

యల్.ఆర్.సి.పి. (లండన్)

యం.ఆర్.సి.యస్.(ఇంగ్లండ్)

హైదరాబాదు మునిసిపాలిటీ

"ఈ శా ఖో ద్యో గు లు అవిహాను ఆంటిమలేరియాగోలీలను పంచిపెట్టి, ఉపయోగించి చూచినారు. మంచిగాపనిచేసినవి.

మునిసిపల్ కమిషనరుకుబదులు

అష్రఫ్ నవాజ్ జంగ్

పాలీక్లినిక్, (హాస్పిటల్)

బొంబాయి

"నేను ముజఫర్పూరు జిల్లాలో బీహారు సెంట్రల్ రిలీఫ్ కమిటీయొక్క మెడికల్ ఆఫీసరుగా పనిచేయుచున్నపుడు మీఆంటిమలేరియాగోలీలు వుపయోగించగా మంచిఫలితకనబడెను

మలేరియాతో బాధపడువాడెవడైనను నాకుకనబడినచో నేనతనికి యీమాత్రలనువాడుటకు గట్టిశిఫారసుచేయగలను యం బి బి యస్.

అవిహాను ఆంటి మలేరియా గోలీలు

ఏ. అమీన్ అండుకో

౧౧౫, ఫ్రీర్ రోడ్డు, కార్నాక్ బందర్, బొంబాయి 3.

టెలిఫోను నెం. ౨౦౭ ౧, ౮ ౨౭౯౬;

టెలిగ్రాం "ఆంటిక్వినిన్"

బ్రాంచి:— యక్సెల్సియర్ బిల్డింగు, హైదరాబాద్, [దక్కన్]

బెంగాలు, బీహారు, ఒరిస్సా అస్సాములకు చీఫు యేజంట్లు

మెసర్సు గాంగ్లీ సాజాల్ అండ్ కో., ౧౧, యీజ్రాస్ట్రీట్, కలకత్తా

అందరు ప్రసిద్ధులగు కెమిస్టులవద్ద దొరుకును.

ఈ ఉ చి త న మూ నా కై వ్రా య దు

డాక్టరులను, ఫ్యాక్టరీలను ధర్మసంస్థలనుకోరినచో ౧౦౦ గోలీలనమూనాలు ఉచితముగాపంపబడును టపాచార్జీలకుగాను "ఏ అమీన్ అండుకో, బొంబాయి 3" అనుఅడ్రెసుకు రాజాలటిక్కెట్లుపంపుడు.

౧౦౦ గోలీలుగల ప్యాకెటొకటికి వెల ౧రు.

(ప్యాకింగుచార్జీ, టపాచార్జీలు వేరే) ఒక్కడజను అంతకంటెయెక్కువసీసాలు తెప్పించుకొనువారిపై ప్యాకింగుటపాచార్జీలుపడవు.

గోల్డుమెడలు

శిలవవంతు ఎచ్. ఓ. ఎచ్. [illegible] అవిహాన్ను స్పెసిఫిక్కు [illegible] [illegible]

(౧౦వ పేజి తరువాయి)

మ. ఘ. వ. నిజాం ప్రభువుగారు

కోణవథి వంతెన ప్రారంభోత్సవము

మ. ఘ. వ. నిజాం ప్రభువుగారు కోణవథిపై కట్టిన వంతెనకు ప్రారంభోత్సవము జరిపెదరని అనుకొనబడుచున్నది. ఇదివరలో నవాబ్ సర్ మేజర్ జనరల్ ప్రిన్స్ ఆజంజాహా బహదర్ గారు ఆ ఉత్సవము జరిపెదరని తలచబడియుండెను. మ. ఘ. వ. ప్రభువుగారు శుక్రవారము [illegible] సాయంకాలము [illegible] హైదరాబాదునుండి బయలుదేరి కామారెడ్డికి పోవుదురట. అక్కడినుండి శ్రీ ప్రభువుగారు మోటారులో నిజాంసాగరమునకు పోవుదురు. పిమ్మట కామారెడ్డికి తిరిగివచ్చి నిజామాబాదులోని వంతెనయొక్క ప్రారంభోత్సవము జరిపెదరు. ఈ ఉత్సవము ముగిసినపిమ్మట వారు ఔరంగాబాదునకు పోవుదురట.

సుంకపుశాఖాధ్యక్షునికి సెలవు

నవాబు [illegible] బహద్దరు గారు [illegible] ఒక వారము రోజులు సెలవుగైకొనినారు. ఈ సెలవు ముగిసినతర్వాత వారి గారు [illegible] అంట్లలోనే సూచ్యముగ ఆఫీసు పనులను చూతురట.

ఉద్యోగవిషయములు

[illegible] గారి [illegible] [illegible] అను శ్రీయుత [illegible] గారికి సెలవునిచ్చినారు. [illegible] [illegible] నియమించినారు.

చికిత్సాలయమునకు విరాళము

హైదరాబాదు [illegible] శ్వేతచికిత్సాలయ భవనమునకై పదివేల రూప్యముల విరాళము ఒసగినట్లు తెలియుచున్నది.

మోటారు వాగనులగూర్చి నిబంధనలు

నగరకొత్వాలుగారి ఆజ్ఞ

౨౦ అర్దీబెహస్తు ౧౩౪౪ సా॥ హైదరాబాదు నగరమున మోటారుబస్సులు మిక్కిలి వేగముగా నడుపుటవల్ల యాత్రికులకు అత్యంతనరముల [illegible] పోవుటకు సమయము దొరకుట కష్టముగనున్నది. [illegible] నగరపురోద్దారుపై [illegible] కారము [illegible] [illegible] [illegible] తిలుపకార [illegible] ఇంతకన్న యొక్కవ నడిపించిన యెడల జాబితా చాలాన్ చేయగలరు. ఇతరకార్యాలవారికి నిక్కలికవ్వపెట్టుట అథవా దారియుక్కకపోవుట [illegible] నిబంధనప్రకారము నడుచుకొనకపోయిన చర్య గైకొనబడును" అని నగరరక్షకశాఖవారు తెలుపుచున్నారు.

[illegible] కొన్ని నిబంధనలను ఇంతకుపూర్వము నగరరక్షకశాఖవారు తెలియజేసియుండిరి ఇప్పుడు కొన్ని నిబంధనలు రద్దుజేసి [illegible] చేసియున్నారు. [illegible] [illegible] [illegible] చాలాన్ చేయగలరందులకై తెలియజేసినారు.

కొత్వాలుగారిచ్చిన బహుమతి

[illegible] సందర్భమున [illegible] నగరరక్షకశాఖాధిపతులగు నవాబు రహమతుయార్జంగు బహద్దర్ గారు [illegible] బహుమానమొసంగిరి.

ప్రెంచిగారికి విందు

నగరరక్షకశాఖాధిపతులగు నవాబు రహమత్ యార్జంగుబహాదర్ గారు [illegible] మంగళవారము [illegible] [illegible] [illegible] సర్ [illegible] ప్రెంచ్ గారికి విందొసగగలరని తెలియుచున్నది.

[illegible]

[illegible] గంటలకు [illegible] [illegible] [illegible] మ. ఘ. వ. ప్రభువుగారు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] తెలియుచున్నది. [illegible] [illegible] తెలియుచున్నది.

నడకపందెములో ప్రెంచిగారు గెల్చుట

[illegible] ౨౦ తారీఖు [illegible] ధూమశకటాలయముల [illegible] ప్రథమపర్యాయము నిజాం కాలేజి, [illegible] [illegible] అధికసంఖ్యాకులుగా [illegible] [illegible] ధూమశకటాలయ, సుంక, [illegible] [illegible] అధికారులు [illegible] ౫౦ మైళ్ల పోటీయు ప్రారంభింపబడెను.

[illegible] పోటీ [illegible] ధూమశకటాలయ, సుంకశాఖలయొక్క [illegible] ధూమశకటాలయశాఖవారి పోటీయందు గెలిచిరి.

[illegible] ధూమశకటాలయశాఖా [illegible] సర్ [illegible] ప్రెంచిగారును [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఇందు ధూమశకటాలయశాఖాధ్యక్షులగు [illegible] సర్ [illegible] ప్రెంచిగారు ప్రథములుగను, [illegible] ద్వితీయులుగాను వచ్చిరి.

ఇతరవిధములగు పోటీలు జరిగినపిమ్మట [illegible] ప్రెంచిగారు [illegible] [illegible] హైదరాబాదు రాష్ట్రమునకు [illegible] సంవత్సరము [illegible] ప్రశంసించిరి. పోటీయందు గెలిచినవారికి ప్రెంచిగారి [illegible] బహుమానముల నొసగెను.

REG. No. N. 45.

Reg. No. M. 2185

STAMP

× 17

Printed and published by G. Ramakrishna Reddy at the Golconda Power Press, Hyderabad [illegible] K. Balakrishna Reddy

గోలకొండపత్రికా ప్రచురములు

ఉచ్ఛల విషాదనాటకము	0-12-0
కృష్ణార్జున సంవాదము	0-6-0
సంఘోద్ధరణ	0-6-0
కర్నూలురాజ వంశావళి	0-2-0
కృష్ణాలహరి	0-1-0
సుధాలహరి	0-2-0
బమ్మెరపోతనామాత్యవిజయము (హరికథ)	0-1-6
రఘునాథ	0-1-0
చారుమినారు	0.1-0
పంచముల చరిత్ర	0-3-0
హాలీకల్దారు జంత్రి	0-2-0
కౌల్లు కుబూలియ్యతులు 100 కి	2-0-0
ప్రామసరీనోట్లు ,,	2.0-0

నోటు:—హిందువులపండుగల ప్రతులు ఖర్చైపోయినవి.

(గోల కొండ పత్రికకు)

మ. ఘ. వ. నిజాం ప్రభువుగారు

కోనాపతిపైన ప్రారంభోత్సవము

మ. ఘ. వ. నిజాం ప్రభువుగారు కోనాపతిపై కట్టిన వంతెనకు ప్రారంభోత్సవము జరిపెదరని అనుకొనబడుచున్నది. ఇదివరలో హాలాఖాన్ మేజర్ జనరల్ ప్రిన్సు ఆజంజాహ బహదర్ గారు ఆయుత్సవము జరిపెదరని తలచబడియుండెను. మ. ఘ. వ. ప్రభువుగారు శుక్రవారము [illegible] హైదరాబాదు [illegible] కోనాపతికి పోవుదురట. [illegible] ప్రభువుగారు మోటారులో [illegible] పోవుదురు. పిమ్మట కోనాపతికి [illegible] వంతెనయొక్క ప్రారంభోత్సవము జరిపెదరు. ఉత్సవము ముగిసినపిమ్మట వారు ఔరంగాబాదుకు పోవుదురట.

సుంకపుశాఖాధ్యక్షునికి సెలవు

నవాబు [illegible] బహదూర్ గారు [illegible] ఒకవారముదినాలు సెలవు గైకొనినారు. ఈసెలవు ముగిసినతర్వాత వారి [illegible] యుంటిలోనే ముఖ్యముగ ఆఫీసుపనులను చూతురట

ఉద్యోగవిషయములు

[illegible] సాహెబుగారి [illegible] ఖాన్ అను శ్రీయుత [illegible] సెలవుమంజూరి అయినది. [illegible] నియమింపబడినారు.

చికిత్సాలయమునకు విరాళము

హైదరాబాదు [illegible] లాల్ రాంలాల్ [illegible] చికిత్సాలయము [illegible] విరాళము ఒసగినట్లు తెలియుచున్నది.

మోటారు వేగమునుగూర్చి నిబంధనలు

నగరకొత్వాలుగారి ఆజ్ఞ

[illegible] హైదరాబాదు [illegible] మోటారువాహనములు మిక్కిలి వేగముగా నడుపుటవల్ల [illegible] అత్యావశ్యకమగుపనులకు పోవుటకు [illegible] కష్టమగుచున్నది. [illegible] నగరపురోడ్లపై గంటకు [illegible] మైళ్లకంటె [illegible] చాలా [illegible] చేయుచున్నారు. ఇతరకారులవారికి [illegible] నిబంధనల [illegible] ఆని నగరరక్షకశాఖవారు తెలుపుచున్నారు

[illegible] కొన్ని నిబంధనలను ఇంతకుపూర్వము నగరరక్షకశాఖవారు తెలియజేసియుండిరి. ఇప్పుడు కొన్ని నిబంధనలు [illegible] చేసియున్నారు. [illegible] తెలియజేసినారు

కొత్వాలుగారిచ్చిన బహుమతి

[illegible] సందర్భమున [illegible] నగరరక్షకశాఖాధిపతులగు నవాబు రహమతుయారంగు బహద్దర్ గారు [illegible] బహుమానమొసంగిరి.

గ్రెంచిగారికి విందు

నగరరక్షకశాఖాధిపతులగు నవాబు రహమతుయారంగుబహాదర్ గారు [illegible] కర్నల్ [illegible] గ్రెంచిగారికి విందొసగగలరని తెలియుచున్నది.

[illegible]

[illegible] నిజాం ప్రభువుగారు [illegible] తెలియుచున్నది.

పడకపందెములో గ్రెంచిగారు గెల్పుట

[illegible] ధూమ్యాళ్వాయ [illegible] నిజాం కాలేజి, గొండలపండు [illegible] ధూమ్యాళ్వాయ [illegible] ప్రారంభింపబడెను.

[illegible] ధూమ్యాళ్వాయ [illegible] పోటీయందు గెలిచిరి

[illegible] ధూమ్యాళ్వాయ [illegible] గ్రెంచిగారు [illegible] ధూమ్యాళ్వాయ [illegible] కర్నల్ [illegible] గ్రెంచిగారు ప్రథములుగా [illegible] ద్వితీయులుగాను వచ్చిరి.

[illegible] గ్రెంచిగారు [illegible] హైదరాబాదు [illegible] గ్రెంచిగారికి బహుమానములనొసగెను.

REG. No. N. 45. Reg. No. M. 2185

STAMP

Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad. Editor K. [illegible] Reddy